# తట్టినా... దట్టినా?



* రచన: 'హయగ్రీవ్' *

వాల్తేరు స్టేషన్‌లో రైలాగిందో లేదో నాకున్న కాస్త లగేజి అయిన ఎయిర్ బ్యాగ్ పట్టుకొని దిగిపోయాను. స్టేషన్ అంతా చాల కలర్‌ఫుల్‌గా ఉంది. వింత వింత రంగుల బట్టలతో అమ్మాయిలూ, అబ్బాయిలూ, వచ్చేవారికి స్వాగతాలు, వెళ్ళేవారికి సెండాఫ్‌లు చెబుతున్నారు. ప్లాటుఫారం టిక్కెట్టు కొనుక్కొని అటువంటివారిని చూసేందుకు మరికొందరు వస్తున్నారు. అందమైన అమ్మాయిల, అందానికి మార్కులు వేస్తున్న టైట్ పాంట్ అబ్బాయిలకు, మొహమాటంలో పెట్టి తన చేతిలో ఉన్న కాస్త పేపర్లు అమ్మి పారేసాడు, పేపరుబోయ్. పెళ్ళివయసులో కళకళ లాడుతున్న అమ్మాయిలు, వారికి ఎస్కార్టుగ వచ్చిన అబ్బాయిలచే పువ్వులు, ఫలహారాదులు, తదితర సంబంధించిన వాటికై అబ్బాయిల పర్సుల బరువును తగ్గించసాగారు. తడి తరిగిన పర్సులతో పలాయానానికి తొందరపడుతున్న అబ్బాయిల ముఖంలో రంగులు చూస్తూ, గేటువైపు నడవసాగాను.

దిగటమంటూ దిగానే గాని ఎక్కడకు వెళ్ళాలో ఎలా వెళ్ళాలో అర్థం కాలేదు. అందులోనూ విశాఖకు రావటం ఇదే! మొదటిసారి మోసాలకు వేషాలకు పుట్టినిల్లని ఎవరో చెప్పగా వినడంతో మరింత భయమనిపించింది. కాని రవి చెప్పిన కురువాం మార్కెట్ స్టాపు పప్పులవీధి గుర్తొచ్చాయి–

యిలా తర్జన భర్జన జరుగుతుండగానే, గేటుదగ్గర టికెట్ కలెక్టరు టిక్కెట్ కత్తిరించడం, రైల్వేకూలీల బారినుండి తప్పించుకొని బయటపడటం జరిగిపోయింది.

కురువాం మార్కెట్‌కి బేరమాడితే రెండు రూపాయలకి తక్కువ కట్టమని భీష్మించుకు కూర్చున్నారు రిక్షావాళ్ళు. ఇంతలో నెంబరు పదమూడు బస్సు వచ్చింది పదండి అంటు, అటు వెళ్ళిన జనంతో వెళ్ళాను. అదృష్టం గొద్ది అది కురుపాం మార్కెట్ వెళ్తుంది. అంటే ఫుట్‌బోర్డుమీద ఉన్న కాస్త చోటులో నా ఒక్క కాలు పెట్టి గట్టిగా గజం పట్టుకున్నాను. యింతలో క్లీనర్ కుర్రవాడు ఫుట్‌బోర్డుమీద నున్న నాకాలు నొకతొక్క–తొక్కి, బస్సును రెండు చరుపులు, చరిచాడు. దాంతో కదిలింది పుష్పకం.

న్యూకోలనీ అనే కేకతో బస్సు ఆగిందో లేదో, జీబ్రాలు జిరాఫీలు ఎక్కుతున్నాయా అనిపించింది. కాని అందమైన అమ్మాయిలకు వచ్చిన అగుపాట్లవి (తిట్టకండి) అమ్మాయిలు అందంగా ఉన్నారుగాని వారివేషాలు నాకు 'జూ' ను గుర్తు తెచ్చాయి.

బస్సు బయలుదేరిందో లేదో మరల ఆగింది. బహుశః బస్సు ఇంతమందిని లాగలేక ఆగింది అనుకున్నాను కాని అది ఒక స్టాఫ్ అని తెలుసుకోగలిగాను. అక్కడ బస్సు ఎక్కిన ఒకామె 'కండక్టర్' అని గర్జించింది. మెల్లగా లోపలకు సర్దుకొని స్థిమితపడ్డవాడినల్లా ఆ గర్జనకు అదిరిపడి అటు చూసాను. (ఆవిడ ఫేషన్‌గా తయారైంది. చదువుకున్నావిడలా ఉంది) కండక్టర్ ప్రశ్నార్థకముఖం ఆమెను చూసింది. లేడీస్ సీటులో జెంట్స్‌ని లేపించు, (లేడీస్‌క్లబ్ సెక్రటరీ అనుకుంటాను) అని గర్వంగా మిగతా లేడీస్ ప్రక్క చూసింది. పాపం, అది తన నుద్దేశించి అందని తెలుసుకొన్న తాతగారు ఐమీన్ ఓల్డ్ మేన్ తన ప్రక్కనున్న కుర్రవాడిని లేపి (పాపం, అతని మనుమడనుకుంటాను) స్టాండింగ్ లిస్ట్‌లోకి జేరేడు. ఆమె ముఖంలో ఆనందం తాండవమాడగా, విజయగర్వంతో బస్సులో వారినంతా తినేసేటట్టు చూసి కూర్చుంది. వీరిని చూస్తుంటే హ్యూమన్ జూ ఎందుకు ప్రపోజ్ చేయకూడదనిపించింది.

క్లీనర్ కుర్రాడి ఈలతో బస్సు ఆగింది. తొమ్మిది అని లెక్కపెట్టాను. అంటే అది నే నెక్కిన దగ్గరనుండి తొమ్మిదవసారి ఆగటం. ప్రక్కవాడిని అడిగి అది కో ఆపరేటివ్ కోలనీ అని తెల్సుకున్నాను. ఫ్రంట్ గేటునుండి మిస్టర్' 72 కంటెస్ట్‌కి బయల్దేరుతున్నట్లు కొంతమంది స్టూడెంట్సు వీరపోజులతో లేడీస్‌తోపాటు ఎక్కారు. వెనుక గేటులో క్లీనర్ కుర్రవాడు 'ఎదురకు జరగాలి సార్' అంటూ–ఫ్రంట్ గేటులో కుర్రవాడు 'వెనుకకు జరగాలి సార్'–మధ్యలో కండక్టరు 'డబుల్ లైన్‌లో సర్దుకోండి సార్' అంటూ–స్టాండింగ్ జనాన్ని యిబ్బంది పెట్టసాగాడు. పురాణాలలో విన్న పుష్పకం ఇదే కాబోలు ననిపించింది నాకు. ఇంతలో క్లీనర్ కుర్రాడి విజిల్‌కు

హుషారు అందుకొంది బస్సు ఇంజను_హుషారు నందుకున్న ఇంజన్ ఊపుకో, లేక కొంటే తనంతటననో ఒక' 72 హీరో ఒకమ్మాయిని డాష్ ఇవ్వటం జరిగింది. వెంటనే స్టుపిడ్......కళ్లు కనిపించటంలేదా? అని స్విచ్ ఏక్షన్‌లా అనేసింది_

కుర్రాడు కొంటెగా.....లేదు....అని సమాధాన మిచ్చాడు.

అయితే 'కళ్ళజోడు తగిలించుకో అంది_'ఆ అమ్మాయి_

'మీ బాబుకు కళ్ళజోడు షాపు ఉందా? ఏమిటి... తెగ, ఎడ్వర్ టైజ్ చేస్తున్నావు'_దానితో ఆ అమ్మాయి ఏమనాలో తెలియక కొన్ని ఇంగ్లీషు తిట్లతో అమాంతం దీవించి పారేసింది. ఆ తిట్లు వినడానికి చిన్న ఇంగ్లీషు పోయిమ్‌లా ఉంది. ఈ జరిగిన సంఘటనను కొంతమంది (ఏజిడు మెన్) ఇలా మారిపోయింది, కాలం అంటూ హిస్టోరియన్స్‌లా వారికాలం, వారి స్టూడెంట్ జీవితం మొదలైన వాటితో (పక్కన కూర్చున్న) కుర్రాళ్లకు బ్రెయిన్ వాష్ చేయసాగారు. యింకో ముసలాయన మునిసిపాలిటీతో మొదలుపెట్టి స్టేట్ మినిస్టర్స్ సెంట్రల్ మినిస్టర్స్‌తో సరిపోనట్టు ఇంటర్ నెషనల్ పాలిటిక్స్‌లో ప్రక్కనవాడి బ్రెయిన్ సర్ఫ్‌తో వాష్‌చేసి అది సరిపోనట్లు టినోపాల్‌లో ముంచి తీసాడు. ఈ ముసలాయన నోటికి ఏరో బ్రేక్స్ ఉంటే బాగుణ్ణు నొక్కిపారేసేవాడిని అన్నట్లు అతనివైపు చూస్తూ, అతని మాటలకు 'ఊ' కొట్టటానికి ఇబ్బందిపడుతూ నెక్స్ట్ స్టాప్ ఎప్పుడు వస్తుందా అన్నట్లు దీనావస్థతో కిటికీలోంచి బయటకు చూడసాగాడు.

మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనములు.


"SVE" నానపెట్టబడ్డ ఆహారధాన్యాల గ్రైండర్లు

¼ నుంచి 1½ లిట్టర్స్‌వరకు, మరియు 20 లిట్టర్స్‌వరకు కెపాసిటీగలదు

*


హోటల్స్, కేంటీన్‌లకు అవసరమైన జత చేర్చిన గ్రైండర్లుకూడా మావద్ద ఉన్నది.

"SVE" మినీటైప్ గ్రైండరు మా ప్రత్యేకత.



మినీటైప్

*



డొమెస్టిక్ పంపులు, ఫ్రాక్షనల్ ఎలెక్ట్రిక్ మోటారులుకూడా మేము సప్లై చేయుదుము.

*

చిరకాల మన్నికకూ, శ్రేష్ఠమైన తయారికకు, ఎల్లప్పుడూ "SVE" గుర్తుగల మెషినరీలనే ఉపయోగించండి.

వ్యాపారస్థులనుంచి ధరఖాస్తులు కోరబడుచున్నాము.

: తయారించువారు :

SRI VENKATESWARA ENGINEERING WORKS, COIMBATORE-11.

ఆంధ్రప్రదేశానికి సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:—

శ్రీ బాలాజీ మిల్ స్టోర్స్, 145-A, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదు-3, (ఎ.పి.)

యింతలో పదమూడు అని లెక్క పెట్టుకున్నాను. అది ఎల్లమ్మతోట అని కండక్టర్, క్లీనర్ల అరుపులతో తెలుసుకున్నాను. బస్సుతోపాటు బస్సు ఇంజన్ కూడ రెస్ట్ తీసుకుంది. బస్సులో చాలమంది జనం దిగిపోయారు. అందరూ ఇంచుమించు సీట్లలో కూర్చున్నారు. నెమ్మదిగా ఒక సీటు చూసుకొని ఈ బస్సు పుణ్యమా అంటూ బరువెక్కిన శరీరాన్ని ఆసీటులో పారేసాను. కండక్టర్, డ్రైవర్, క్లీనర్ వారి బడలికను టీ అనే టానిక్‌తో పోగొట్టుకోటానికి ప్రయత్నిస్తున్నారు. గట్టిగా నాలుగు బీడీదమ్ములు లాగి బస్సును కదిపాడు డ్రైవర్. రైట్, రైట్ అంటూ క్లీనర్ కుర్రాడు హుషారుగా రెండు గీటులు సరుకొన్నారు. పద్మానివాస్. ధర్మాసుపత్రి అన్న కేకతో డ్రైవర్ కాళ్ళు బ్రేకును తొక్కాయి. అక్కడ కాలేజీ గరల్స్ మిస్టర్, 72 లను తీసిపోము అన్నట్లు గోగో......గాగుల్స్‌తో, బెల్‌బోటం పాంట్లు, వస్త్రాలతో స్త్రీ పురుషులకు సమాన హక్కులున్నాయి అన్నట్లు నిరూపించారు. వారి సంభోదన కూడ వాట్ మేన్ అని పురుష సంబోదనగా మార్చి పారేశారు. బస్సులో కూర్చున్న మిస్టర్, 72 ల హుషారు పట్టపగ్గం కాలేదు. మెసర్స్ అండ్ మిస్టర్, 72 ల మధ్య జోకుల ప్రవాహం, కండక్టర్ డ్యూటీని మరపించింది.

'డర్టీ రోగ్' అందో నవయువతి, ఆస్పత్రి పనిమీద తొందరగా దిగుతూ తనను రాసుకుపోయిన ఓ వృద్ధరోగిని, గొంగళిని చూసినంత అసహ్యంగా చూస్తూ.

అటువంటి అంటరాని (టచ్ మినాట్) అమ్మాయిలు ఇటువంటి క్రౌడ్ ఉన్నబస్సుల్లో ఎందుకెక్కడమో అర్థంకాలేదు నాకు.

క్లీనర్ చరుపుకి బయల్దేరింది బస్సు హిందీ సినిమా వాల్ పోస్టర్లను, తమ వేషాలనూ చూసుకుంటున్న అమ్మాయిల ఏకాగ్రతకు భంగం వాటిల్లింది.

వాళ్ళు మాట్లాడే ప్రతిమాట సినిమాలమాట, సినిమాలో కథకంటే వీరికి కావలసినది వారి వస్త్రధారణ. వారినోట్లో అనేక హిందీ ఇంగ్లీష్ పిక్చర్ల పేర్లు దొర్లిపోతున్నాయి. వారి వెనుక అబ్బాయిలు ఒకడు హీరోపోజు, ఇంకొకడు విలన్ పోజు, ఇంకొకడు రాజబాబు ధోరణిలో మాట్లాడుకుపోతున్నాడు. ఇంతలో ఒకడు ఒరేయి మనం ఇవాళ 30/- రూపాయలు సంపాదించాం! ఎలాగో తెలుసా! మా బాబుని పిక్‌నిక్‌కి 15/- రూపాయలు అడిగాను. 'ఛీ...వెధవ పిక్నిక్‌లు మీరూను......చదువు తక్కువ వేషాలెక్కువ' అని నాలుగక్షింతలు వేశాడు. తరువాత మన తెలివి తేటలన్నీ ఉపయోగించి అకౌంట్ బుక్స్‌కి 30 రూపాయలు చెక్కేసాను. (దీంతో ఎక్కవుంట్స్ బుక్ నన్ను ఈ చిక్కుల్లోంచి మూడవసారి కాపాడింది.) ఇల్లా ఎవడి ప్రతాపం వాడు చెప్పుకుపో సాగాడు_ఇంతలో కాలేజీ రాగానే వచ్చింది - ప్రతి విద్యార్థి క్లీనర్ చేతిలో పదిపైసలబిళ్ళ పడేసాడు_నాముందు సీటులో వున్న ఇద్దరమ్మాయిలూ మరికొంత మంది జనంతో రథం కదలింది_కండక్టర్‌ను పిలచి కర్బామార్కెట్టు రాగానే చెప్పుమన్నాను వాడు వినిపించుకున్నట్లు లేదు_కానీ నా ముందుసీటులో వున్న ఇద్దరమ్మాయిలూ మేమూ అక్కడే దిగుతాం మాతోపాటు

(తరువాయి 81వ పేజీలో)

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆదారపడునవి.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో :—

లోధ్ర

గర్భపోషణకు, సుఖప్రసవమునకు :—

గర్భరక్షక

వేవిళ్ళకు, మలబద్ధకమునకు :—

"మాదీఫల" రసాయనం

ప్రసవానంతరం బలమునకు
క్షీరవృద్ధికి :—

సౌభాగ్య శొంఠి

70 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు.

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు-14.


ఏజెంట్లు :
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ.

(26వ పేజి తరువాయి)

దిగింది. అభయ హస్తం చూపారు-నా గుండె కుదుట పడింది, అని అనుకోకుండా వెరికైండ్ ఆఫ్ యు, అనేసింది నానోరు-

క్లీనర్లు జనం లేకపోవటం చూచి గేట్లు వదిలి సీట్ల నలంకరించారు-వారి పెదవులమధ్య బీడీలు నృత్యంచేస్తు న్నాయి-వారి దమ్ములు, బస్సులో సువాసనను వెదజల్లాయి-స్త్రీలు ఆ సువాసనల పరిమళాన్ని తట్టుకోలేక రుమ్మాలు ముక్కుకు అడ్డుపెట్టుకున్నారు-క్లీనర్లు అరవడం మానేసారు-డ్రైవరు తన ప్రేమతో అందర్నీ ఈలోకం లోకి తెచ్చాడు-ఆ అమ్మాయలు దిగమన్నారు-మానంగా బ్యాగ్ బుజాని తగిలించి దిగాను-వారు నన్ను వింతగా చూసి నవ్వడం నాకు నచ్చకపోయినా, వారిని పప్పుల వీధి ఎక్కడ అని అడగక తప్పలేదు-వారు వెటకారంగా 'మనదే వూరు బాబ్జీ' అని అడిగారు. నాకు కోపం వచ్చింది. సర్దుకొని 'మీవూరు నాకు తెలియదు పైగా నాపేరు బాబ్జీకాదు- నా వూరుపేరు చెపితేగాని నాకు పప్పులవీధి దారిచెప్పరా' అంటూ అడిగాను- అదేంలేదు తిన్నగా వెళ్లి ఎం. ఎం. ఎస్ బేకరీ నుండి రైటుపైడు తిరగండి అంది అందులో ఒకామె. అలా నన్ను, నా కాళ్ల సత్తువగ పరీక్షించిన ఆ అమ్మాయిలను తిట్టు కొంటూ, నా తెలివితేటలను నేనే తిట్టుకున్నాను.

ఇదంతా పప్పుల వీధిలో ముఖంపెట్టిన రవికి ఇంటిలో, కాఫీ త్రాగుతూ విన్నవించుకొన్నాను ఒరేయి అది థర్టీన్ కాదురా డర్టీన్' అంటూ నేను చేసిన ప్రయాణాన్ని గుర్తుచేసుకొని ఏడ్వలేక నవ్వాను-


శివరామ్

పిండి రుబ్బే యంత్రములు.
హోటల్సుకూ, ఇంటిపనికీ అతి ఉపయోగ[illegible]మైనది.

*

♦ నిశ్శబ్దమైన పరుగు. ♦ చిరకాల మన్నిక.
♦ ఖర్చులో తక్కువ ♦ శ్రమవుండదు.

*



"శివరామ్"
3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.

అత్యుత్తమమైన బాల్ బేరింగుతో అమర్చబడినది. పంపించే ముందు బాగా పరీక్షచేసి ప్రతి మోటారునూ పంపబడును.

వివరములకు

Phone : 35291
SIVARAM ENGINEERING WORKS
Patel Road, : : Coimbatore-9

*Madras Branch:—*
Phone : 29725
No. 267, Angappanaicken Street,
MADRAS-1.